TELANGANA CAPITAL

# తెలంగాణ క్యాపిటల్

నిజం.. నిజాయితీ.. నిబద్ధత

TELANGANA CAPITAL NEWS

www.telanganacapitalnews.com

హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 121 | బుధవారం, సెప్టెంబర్ 4, 2024 | కంప్లిమెంటరీ కాపీ | పేజీలు : 4

## ఖమ్మంలో ఆక్రమణల వల్లే వరదలు...

# హైడ్రా తరహా వ్యవస్థ తీసుకొస్తాం: సిఎం రేవంత్

హైదరాబాద్: జిల్లాలోనూ హైడ్రా తరహా వ్యవస్థ తీసుకొస్తామని, చెరువులు, కుంటల ఆక్రమణ క్షమించరాని నేరమని, ఈ ఆక్రమణలపై రాష్ట్రవ్యాప్తంగా అధికారులు స్పెషల్ డ్రైవ్ చేయాలని, దీంతోపాటు చెరువులు, నాలాల కబ్జాకు సంబంధించిన నివేదికను సిద్ధం చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అధికారులతో మహబూబాబాద్‌లో నిర్వహించిన సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆకేరు వాగుబారిన పడిన మూడు తండాలను కలిపి ఆదర్శ గ్రామంగా నిర్మిస్తామని దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సిఎం అధికారులకు సూచించారు. విదేశాల్లో కెటిఆర్ జల్సా చేస్తున్నాడని, కెసిఆర్ ఓ మానవత్వంలేని మనిషని సిఎం రేవంత్ విమర్శించారు.

**ఆక్రమణలు తొలగించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్**

చెరువులు, కుంటల ఆక్రమణల వల్లే వరదలు వచ్చాయని, వాటిని అరికట్టేందుకు హైడ్రా తరహా వ్యవస్థలను తీసుకొచ్చామని ఆయన తెలిపారు. చెరువుల ఆక్రమణ క్షమించరాని నేరమని ఆయన అన్నారు. చెరువుల ఆక్రమణలు తొలగించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఓ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని ఆయన వివరించారు. చెరువులు, కుంటలు నాలాలు ఆక్రమించి భవనాలు నిర్మించుకున్న వారి జాబితాను సిద్ధం చేయాలని అధికారులను సిఎం రేవంత్ ఆదేశించారు చెరువు ఆక్రమణలో ఎంతటి వారున్నా వదిలే ప్రసక్తే లేదని అన్నారు.

ఆక్రమణకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ ఆదేశించారు. ఖమ్మంలో ఓ మాజీ మంత్రి ఆక్రమణల వల్లే అక్కడ వరదలు వచ్చాయని, వాటిని తొలగింపజేసే దమ్ము మాజీ మంత్రి హరీశ్ రావుకు ఉందా..? అని సిఎం రేవంత్ ప్రశ్నించారు. ప్రజలు వర్షాలతో ఇబ్బందులు పడుతుంటే కెటిఆర్ ఇంగ్లండ్‌లో కూర్చొని ట్వీట్లు చేస్తున్నారని సిఎం విమర్శించారు. వందల ఎలుకలు తిన్న పిల్లి కాశీయాత్రకు బయల్దేరినట్టు హరీశ్ రావు ఖమ్మం యాత్ర పెట్టుకున్నారని ఆయన ఆరోపించారు. పదేండ్లు అధికారంలో ఉన్న కెసిఆర్ వరదలు వచ్చినప్పుడు ఎప్పుడైనా బాధితుల వద్దకు వచ్చారా..? అని సిఎం రేవంత్ ప్రశ్నించారు. కెసిఆర్‌కు మానవత్వం లేదని ఆయన అన్నారు.

**బురదను తొలగించే పనులు వేగవంతం చేయాలి**

వరద తగ్గుముఖం పట్టినందున బురదను తొలగించే పనులు వేగవంతం చేయాలని అధికారులకు సిఎం సూచించారు. కూలిపోయిన స్థంబాలు, ట్రాన్స్ ఫార్మర్లను పునరుద్ధరించి తక్షణమే విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున పరిహారం చెల్లిస్తామని చెప్పారు. జాతీయ విపత్తుగా భావించి ఐదు వేల కోట్ల పరిహారం ఇవ్వాలని ఆయన కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. మహబూబాబాద్ జిల్లాలో అధిక వర్షపాతం నమోదైందని ముఖ్యమంత్రి



రేవంత్‌రెడ్డి చెప్పారు. అలాగే సహాయచర్యల్లో నిరంతరం పనిచేసిన రెవెన్యూ, పోలీసు సిబ్బందిని ముఖ్యమంత్రి అభినందించారు. అధికారుల చర్యలతో ప్రాణనష్టం చాలావరకు తగ్గించగలిగామని పేర్కొన్నారు.

## జిల్లాలోనూ చెరువుల ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్..



హైదరాబాద్: హైదరాబాద్‌లో హైడ్రా ఏర్పాటైన తరహాలో రాష్ట్రవ్యాప్తంగా చెరువుల పరిరక్షణకు జిల్లాల్లో వ్యవస్థను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. చెరువుల ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్ చేపడతామని ప్రకటించారు. ఆక్రమణ దారులు ఎవరున్నా, ఎంతటి వారున్నా వారిని తొలగించాల్సిందేనని స్పష్టం చేశారు. వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన అనంతరం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాల్లోనూ హైడ్రా తరహా వ్యవస్థలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. "రాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్ చేపడతాం.. ప్రజాప్రతినిధులు కావొచ్చు, సమాజంలో బాగా ఇన్‌ఫ్లుయెన్స్ ఉన్నవారు కావొచ్చు.. ఎలాంటి ఒత్తిడి వచ్చినా తట్టుకునేందుకు ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది.. ప్రభుత్వం వెనక్కి తగ్గదు. చెరువులు, కుంటలు, కాల్వలు, నాలాలకు సంబంధించి ఆక్రమణలపై స్పష్టమైన చర్యలు తీసుకుంటాం, ఆక్రమణలకు సహకరించిన అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామం"అని చెప్పారు.

## ముందస్తు చర్యల వల్ల 3 వేల మందిని రక్షించాం: పొంగులేటి

హైదరాబాద్: కష్ట కాలంలో ఉన్న ప్రజలను కాపాడుకునేందుకు వరద ప్రభావిత ప్రాంతాల్లో యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు చేపట్టాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పరిస్థితులను మంగళవారం ఆయా జిల్లా కలెక్టర్‌లతో ఆయన టెలిఫోన్ లో సమీక్షించారు. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్, తిరుమలయపాలెం మండలాల్లో పర్యటించారు. గంట గంటకు హైదరాబాద్‌లోని విపత్తుల నిర్వహణ విభాగం అధికారులతో మాట్లాడుతూ వారిని అప్రమత్తం చేస్తూ వారికి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీచేశారు. వరద ప్రభావిత ప్రాంతాలల్లో నెలకొన్న పరిస్థితులకు అనుగుణంగా సహాయక చర్యలు కొనసాగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. విపత్తుల నిర్వహణ విభాగంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంకు వస్తున్న ఫిర్యాదులు, తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని పూర్తి వివరాలను జిల్లాల నుంచి తెప్పించుకోవాలని ఆయన సూచించారు.

**117 గ్రామాల్లో 67 వేల మంది**

ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో 117 గ్రామాల్లో 67 వేల మంది భారీ వర్షాలు, వరదల వల్ల ప్రభావితమయ్యారని, ఇందులో ఒక ఖమ్మం జిల్లాలోనే 49 వేల మంది ఉన్నారని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 133 పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసి 10,538 మందిని తరలించినట్టు ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం తీసుకున్న ముందస్తు చర్యల వల్ల 3,039 మందిని రక్షించుకోగలిగామని ఆయన తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం ఇప్పటి వరకు 44 ఇళ్లు పూర్తిగా దెబ్బతినగా 600 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే ఇళ్లు పూర్తిగా కోల్పోయిన వారికి కొత్తగా మంజూరుచేయాలని, పాక్షికంగా దెబ్బతిన్న ఇండ్లకు వెంటనే మరమ్మతులను చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. 51 బ్రిడ్జిలు, 249 కల్వర్ట్, 166 ట్యాంకులు దెబ్బతిన్నాయని, 13,342




జీవాలు మృతి చెందాయని ఆయన తెలిపారు.

**ఆహారం, త్రాగునీరుకు ఏలోటు రాకుండా**

వరద ప్రభావిత ప్రాంతాల్లో ఆహారం, త్రాగునీరుకు ఏలోటు రాకుండా అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. వరద భాదితులు ఎదురు చూడాల్సిన పరిస్థితులు కల్పించకుండా సమయానికి ఆహారాన్ని అందించాలన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో అసలైన సవాలు ఇప్పుడు ఎదురవుతుందని మానవీయ కోణంలో సహాయ చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా వృద్దులు, గర్భిణీలు, పసిపిల్లలు, దివ్యాంగుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. మరికొన్ని రోజులు ఇదేవిధంగా అప్రమత్తంగా ఉండాలని, నష్ట పోయిన వారిని ఆదుకుంటూ కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలవాలని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ మళ్లీ సాధారణ జీవితం గడిపేలా చరవేగంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. వర్షాలు తగ్గడంతో వరదలు తగ్గుముఖం పట్టి బురదమయమైన ప్రాంతాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు.

## తెలంగాణకు ఎల్లో అలర్ట్ జారీ




హైదరాబాద్: తెలంగాణలోని పలు జిల్లాల్లో మంగళవారం, బుధవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మంగళవారం కొమురంభీం, ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట్, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల్లో భారీ వర్షం పడే అవకాశం ఉందని ఐఎండి ప్రకటించింది. ఇక బుధవారం కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే అవకాశం ఉందని తెలిపింది. మధ్య విదర్భ ప్రాంతంలో కేంద్రీకృతమైన అల్పపీడనం ప్రస్తుతం బలహీనపడి పశ్చిమ విదర్భ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమై ఉంది. దీనికి అనుబంధంగా ఉన్న ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుంచి 31 కిమీ. ఎత్తు వరకు ఆవరించి ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. కోస్తాంధ్ర, యానం పరిసర ప్రాంతాల్లో సగటు సముద్ర మట్టం నుంచి 3.1 మొదలుకుని 5.8 కిమీ. మేరకు ఉపరితల ఆవర్తనం రూపొందిందని ఐఎండి పేర్కొంది.

## ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

### 9 మంది మావోయిస్టుల మృతి



దంతెవాడ: ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో మంగళవారం భద్రతా దళాల ఎదురుకాల్పులలో 9 మంది మావోయిస్టులు మరణించినట్లు సీనియర్ పోలీసు అధికారి ఒకరు ప్రకటించారు. దంతెవాడ, బీజీపూర్ జిల్లాల సరిహద్దుల వెంబడి ఉన్న అడవులలో ఉదయం 10.30 గంటల ప్రాంతంలో కాల్పుల పోరు ప్రారంభమైనట్లు జస్టర్ రేంజ్ ఐజి సుందర్‌రాజ్ పి తెలిపారు. జిల్లా రిజర్వ్ గార్డు, సెంట్రల్ రిజర్వ్ పోలీసు ఫోర్స్‌లతో కూడిన భద్రతా దళాల ఉమ్మడి బృందం మావోయిస్టుల కోసం గాలింపు జరుపుతుండగా కాల్పుల పోరు జరిగినట్లు ఆయన చెప్పారు. కొన్ని గంటల పాటు జరిగిన కాల్పుల పోరు అనంతరం యూనిఫాం ధరించిన 9 మంది మావోయిస్టుల మృతదేహాలు అడవిలో లభించినట్లు ఆయన చెప్పారు. ఆ ప్రదేశంలో భారీ స్థాయిలో ఆయుధాలు, మందుగుండు సామగ్రి లభించినట్లు ఆయన తెలిపారు. ఈ కాల్పుల పోరులో భద్రతా సిబ్బంది సురక్షితంగా ఉన్నారని, గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఆయన చెప్పారు. బస్తర్ ప్రాంతంలో దంతెవాడ, బీజాపూర్‌తోసహా ఏడు జిల్లాలు ఉన్నాయి. నేటి సంఘటనతో ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన వివిధ ఎన్‌కౌంటర్లలో మొత్తం 154 మంది మావోయిస్టులు మరణించారు.

## కశ్మీరులో బిజెపితో పొత్తు ప్రసక్తి లేదు: మెహబూబా ముఫ్తి

శ్రీనగర్: జమ్మూ కశ్మీరు అసెంబ్లీ ఎన్నికలలో బిజెపితో పొత్తు ప్రసక్తి లేదని పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తి మంగళవారం స్పష్టం చేశారు. ఎన్నికల తర్వాత తమ పార్టీ భాగస్వామ్యం లేకుండా ప్రభుత్వం ఏర్పడే అవకాశం లేదని ఆమె ప్రకటించారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ఏకైక లక్ష్యంతోనే నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సి) ఎన్నికల్లో పోటీ చేస్తోందని ఆమె విమర్శించారు. 1947 నుంచి ఆ పార్టీ అదే పని చేస్తోందని, ప్రభుత్వ ఏర్పాటు, మంత్రి పదవుల కోసమే ఆ పార్టీ పొత్తులు కుదుర్చుకుంటుందని ఆమె ఆరోపించారు. అజెండా కోసం తన పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తోందని, అయితే తన పార్టీ ప్రమేయం లేకుండా ప్రభుత్వ ఏర్పాటు అసాధ్యమని ఆమె స్పష్టం చేశారు. 2015లో బిజెపితో కలసి సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మెహబూబా ప్రస్తుత ఎన్నికల్లో బిజెపితో పొత్తు పెట్టుకునే అవకాశం లేదని చెప్పారు. ఎన్‌సితో పొత్తు పెట్టుకుని పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ తరఫున



జమ్మూ కశ్మీరులో బుధవారం ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రచారం చేయనుండడాన్ని ప్రస్తావించగా రాహుల్ రాకను స్వాగతిస్తున్నట్లు ఆమె చెప్పారు. ఆయన ప్రచారం కోసం కశ్మీరు వస్తున్నారని, ఆ హక్కు ఆయనకు ఉందని ఆమె తెలిపారు.

## సహాయక చర్యలపై హరీశ్ రావు వ్యాఖ్యలు

ఖమ్మం: మాజీ మంత్రి హరీశ్ రావు మంగళవారం ఖమ్మం జిల్లాలోని వరద ప్రాంతాల్లో పర్యటించారు. తర్వాత మీడియాతో మాట్లాడారు. వరదల్లో సర్వం కోల్పోయి బాధితులు కట్టు బట్టలతో మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు. వరదల్లో 30 మంది చనిపోతే ప్రభుత్వం 15 మందే చనిపోయారని చెబుతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మృతుల కుటుంబాలకు ఏదో తూతూ మంత్రంగా నష్టపరిహారం ప్రకటించారని, మృతుల కుటుంబాలకు 25 లక్షల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వరదలకు ఇంత భారీ నష్టం జరిగినా కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఎన్ డిఆర్ఎఫ్ బలగాలను పంపలేదని హరీశ్ రావు ప్రశ్నించారు. వరద సహాయక చర్యల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం విఫలమయ్యాయని విమర్శించారు. వర్షం తగ్గిన విద్యుత్ సరఫరా పునరుద్ధరణ జరగలేదన్నారు. వరద బాధితులు మంచి నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.




# వర్షాల వల్ల అక్కడక్కడ వర్షపు నీరు నిల్వ ఉండటంతో

### -దోమలు వ్యాప్తి చెందే ప్రమాదం ముందస్తు చర్యలు తీసుకోవాలి

### -నీటి నిల్వ ఉండకుండా వారంలో రెండు రోజులు డ్రై డే కార్యక్రమం చేపట్టాలి

### -పారిశుధ్యం, ఫీవర్ సర్వే పకడ్బందీగా జరగాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి




**వనపర్తి సెప్టెంబర్ 3:**

వనపర్తి జిల్లాలో కురుస్తున్న వర్షాల వల్ల ఇంటి మిద్దెలు, పాత టైర్లు, కుండలు ఇతర ప్లాస్టిక్ సమాన్లలో నిలువ నీరు ఉండకుండా ఎప్పటికప్పుడు పారవేసే విధంగా డ్రై డే కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించి దోమలు వ్యాప్తి చెందకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్, పంచాయతీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం వనపర్తి మండలంలోని అచ్యుతాపుర్, పెద్దమందడి, అనకాయపల్లి తాండా లో కలక్టర్ పర్యటించారు. డ్రై డే కార్యక్రమం నిర్వహణతో పాటు అంకాయపల్లి తాండా లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, పెద్దమందడి కస్తూర్బా బాలికల విద్యాలయంలో అమ్మ ఆదర్శ పాటశాల పనుల పురోగతిని పరిశీలించారు. డ్రై డే సందర్భంగా గ్రామాల్లో చేపడుతున్న పారిశుధ్య కార్యక్రమాలు,డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ఇంటిని సందర్శించారు.పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలక్టర్ ఒ.పి రిజిస్టరు, ఈ.డి.డి,స్టాక్, రక్త నమూనాల పరీక్షల రికిష్టర్లను తనిఖీ చేశారు. జ్వరం వచ్చిన ప్రాంతంలో పారిశుధ్య పనుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, చుట్టుప్రక్కల ప్రాంతంలో నిల్వ నీరు లేకుండా చేయటంతో పాటు ఫీవర్ సర్వే పకడ్బందీగా నిర్వహించి వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు. పెద్దమందడి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశికించడంతో పాటు పాఠశాలలో ఉన్న మౌలిక వసతులు పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, విద్యార్థుల మెస్ కమిటీ ద్వారా సరకుల నాణ్యత ధృవీకరణ చేయించి రిజిస్టరులో సంతకాలు తీసుకోవాలని సూచించారు. పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ఈ మధ్యకాలంలో వచ్చిన అవుట్ పేషంట్లు, అందులో జ్వరంతో వచ్చిన వారు ఎంతమంది, ఎంతమందికి రక్త నమూనాలు సేకరించారు వాటిలో పాజిటివ్ కేసులు ఎన్ని అని ప్రశ్నించారు. బర్త్ ప్లాన్ ఈ.డి.డి రిజిస్టరు ను పరిశీలించారు. రక్త నమూనాలు సేకరించి ఎలిజా పరీక్షకు పంపించాలని సూచించారు. పాముకాటు, కుక్క కాటుకు మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. వర్షాల వల్ల నష్టపోయిన పంటల వివరాలు సేకరించి నివేదికను త్వరగా ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.జిల్లాలో ఎడతెరపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు జిల్లాలో ఎక్కడెక్కడ ఏయే పంట నష్టం జరిగింది ఎంత నష్టం జరిగింది అనే పూర్తి వివరాలు సేకరించి నివేదికను త్వరగా ఇవ్వాలని వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్ ను ఆదేశించారు. వరి, జొన్న, పత్తి పంటలు నీట మునగటం, జొన్న చేను పడిపోవడం జరిగిందని, వ్యవసాయ విస్తీర్ణాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో మాట్లాడి పంటనష్టం వివరాలు సేకరించాలని ఆదేశించారు.అచ్యుతాపుర్, చిన్నమందడి గ్రామంలో పర్యటించిన కలెక్టర్ వ్యవసాయ అధికారులు వ్యవసాయ రుణం మాఫీ కానీ అర్హులైన రైతుల నుండి అఫిడవిట్ ఆన్లైన్ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. రైతుల వివరాలు తీసుకొని తప్పులు లేకుండ వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు.పెదమందడి మండల పరిధిలో పర్యటించిన కలెక్టర్ ఆర్డీఓ పద్మావతి జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ నాయక్,జిల్లా వైద్య శాఖ అధికారి జయచంద్ర మోహన్, జి.సి.డి. ఒ శుభలక్ష్మీ, వనపర్తి తహసిల్దార్ చాంద్ పాషా, పెద్దమందడి తహసిల్దార్ వెంకటేశ్వర్లు, యం.ఈ.ఒ శ్రీనివాస్ గౌడ్, శివశంకర్, ఎంపీడీఓ లు, తదితరులు పాల్గొన్నారు

## కీ,శే,మార్థమ్మా కుటుంబాన్ని పరామర్శించిన - చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినలి

### - రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి




**వనపర్తి సెప్టెంబర్ 3:**

వనపర్తి విమోచన హాస్పిటల్ డాక్టర్ రాఘవులు భార్య కీ,శే, మార్తమ్మ మరణించినందున తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆ కుటుంబాన్ని పరామర్శించిన మార్తమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆ కుటుంబానికి సానుభూతి తెలుపుతూ,డాక్టర్ రాఘవులు కి మనోధైర్యాన్నిస్తూ, ధైర్యంగా ఉండాలని, జీవితంలో ఒడిదుడుకుల నేటివి సహజం, వాటిని ఎదుర్కొంటూ ముందుకు సాగాలని, మీకు మీ కుటుంబానికి ఎల్లవేళలా తోడుగా ఉంటానని ధైర్యం చెప్పారు,ఈ కార్యక్రమంలోసింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తో పాటు,టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, టిఆర్ఎస్ పార్టీ వనపర్తి జిల్లా అధికార ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గులాం ఖాదర్ ఖాన్ టిఆర్ఎస్ పార్టీ మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్,టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉంగ్లం తిరుమల్, స్టార్ రహీం,టిఆర్ఎస్ పార్టీ మండల యువత అధ్యక్షులు చిట్యాల రాము, వనపర్తి పట్టణ టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు జోయెబ్ హుస్సేన్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తోట శ్రీను తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## క్రీడల్లో రాణిస్తున్న వివేకానంద హై స్కూల్ విద్యార్థులు

**(చిన్నంబావి సెప్టెంబర్ 03)**

ఆంధ్ర ప్రదేశ్ లోని రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 30 నుంచి 1వ తేదీ వరకు సెకండ్ సౌత్ జోన్ టార్గెట్ బాల్ పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తృతీయ స్థానం కైవసం చేసుకున్నది , ఈ విషయాన్ని చిన్నంబావి మండల పరిధిలో ఉన్న వివేకానంద స్కూల్ ప్రిన్సిపాల్ టి లింగ స్వామి మరియు పిఈటి ఉమాశంకర్ మంగళవారం ఒక ప్రకటన తెలియజేశారు. ఈ పోటీల్లో పురుషుల విభాగంలో తెలంగాణ కర్ణాటక మధ్య జరిగిన మ్యాచ్లో తెలంగాణ జట్టు గెలుపొందింది. తర్వాత ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, జట్లు రెండు మ్యాచ్లో కూడా చిన్నపాటి విజయం సాధించినట్లు టోర్నమెంట్ ఆర్గనైజర్ తెలియజేశారు. ఈ సెమీ ఫైనల్ లో పుదుచ్చేరి క్రీడాకారుల మధ్య జరిగిన మ్యాచ్లో తెలంగాణ జట్టు ఓటమిపాలైంది ఇంకా ఈ టోర్నమెంట్లో తెలంగాణ



జట్టుకు కర్ణాటక పుదుచ్చేరి ఆంధ్ర ప్రదేశ్ తమిళనాడు జట్టుతో పోటీ పడి మూడవ స్థానం కైవసం చేసుకుంది. ఈ పోటీల్లో , వివేకానంద స్కూల్ కి చెందిన విద్యార్థులు యశ్వంత్ %o /శీ% గోపాలకృష్ణ జటప్రోల్ గ్రామం,శశాంక్ %o/శీ% శేఖర్ ఐజ మండలం యోగేష్ %o/శీ% వెంకటేశ్వర్లు కాలూరు విద్యార్థులు అద్భుత ప్రదర్శనకనబరిచారు.

## రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు ఎంపికైన లిటిల్ ఏంజెల్స్ స్కూల్ విద్యార్థులు - సన్మానించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**నారాయణపేట సెప్టెంబర్ 3:**

ఆగస్టు 27న, నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి .గోపాలం ఆధ్వర్యంలో, మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో నిర్వహించిన రోడ్డు స్పీడ్ 2 కిలోమీటర్ల సబ్ జూనియర్స్ సైకిలింగ్ పోటీలలో మక్తల్ లిటిల్ ఏంజిల్స్ పాఠశాల బాలికలు అనిత ,జయలలిత రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైనందులకు, అలాగే ఆగస్టు 30న సాయి జ్యోతి ఉన్నత పాఠశాల లో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్స్ టెన్నికాయిట్ పోటీలలో లిటిల్ ఏంజెల్స్ విద్యార్థులు కీర్తి, అజయ్ కుమార్ క్రీడా ప్రతిభను చాటి ,రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికై ,నిజామాబాద్ ఆర్మూర్ లో జరిగిన క్రీడల్లో పాల్గొని ప్రశంసా పత్రాలు పొందిన కీర్తి, అజయ్ కుమార్ ను ,అనితను, జయలలితను ఈ నెల 3 తేదీన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తన స్వగృహంలో క్రీడాకారులను శాలువలతో ఘనంగా సన్మానించారు .అలాగే పిఈటి దామోదర్ ను కూడా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులకు పూర్తి సహకారం అందిస్తానని రాష్ట్రస్థాయిలో రాణించి ,జాతీయ స్థాయికి ఎదగాలని ఆయన కోరినారు. విశ్రాంత పిఈటిబి .గోపాలం రిటైర్మెంట్ తర్వాత కూడా మక్తల్ లో క్రీడాకారులను తయారు చేస్తూ, ప్రోత్స ఇస్తున్నందుకు ఆయనను అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ మై బోలి మాట్లాడుతూ మా పాఠశాల నుండి నలుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనడం మా అదృష్టమని విశ్రాంత బి. గోపాలమునకు కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన బాలబాలికలను, అందుకు కృషిచేసిన పిఈటి బి. దామోదర్ ను జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం పాఠశాల ప్రిన్సిపల్ మహిబలి, కరస్పాండెంట్ జగదీష్ , పి ఈ టి బి .దామోదర్ బి. చంద్రకాంత్ గౌడ్ ,,బోయ రవి, కట్ట సురేష్ ,గోవర్ధన్ అభినందించి పాల్గొన్నారు.

## అన్నదాతల శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగండి

### - బ్యాంకు అదికారులకు సందేశం ఇచ్చిన డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి




**మహబూబ్ నగర్, సెప్టెంబర్ 3:**

రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా బ్యాంకు అధికారులు ముందుకు సాగాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. సెరికల్చర్ రైతులను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. బ్యాంకు అధికారులు ఏ పని చేసినా అంతిమంగా అది అన్నదాతలకు మేలు జరిగేది గా ఉండాలని ఆయన కోరారు. మంగళవారం నాడు మహబూబ్నగర్ పట్టణంలోని డిసిసిబి బ్యాంకు ఆవరణలో నిర్వహించిన బ్యాంకు మేనేజర్ల సమావేశానికి డిసిసిబి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో సాహసోపేతంగా రైతు రుణమాఫీని చేపట్టాడని.. ప్రతి ఒక్క అన్నదాతకు దీని ఫలాలు అందుతున్నాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రుణమాఫీ అందని రైతుల వివరాలను తీసుకుని వారికి అవసరమైన న్యాయం చేయాలని ఆయన సూచించారు. అర్హత కలిగిన ఏ ఒక్కరైతు కూడా బాధపడకుండా అవసరమైన చర్యలు చేపట్టాల్సిన బాధ్యత బ్యాంకు మేనేజర్ల పైనే ఉందని ఆయన స్పష్టం చేశారు. వ్యవసాయ శాఖతో అనుసంధానమై కో–ఆపరేటివ్ బ్యాంక్ అధికారులు ముందుకు సాగి రైతులకు మేలు చేయాలని ఆయన కోరారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి మరింత భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం - ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట ప్రతినిధి)**

పేద ప్రజల ఆరోగ్యానికి మరింత. భరోసా కల్పించడానికి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం ద్వారా చెక్కుల పంపిణీ చేస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పేర్కొన్నారు.మంగళవారం అచ్చంపేట పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే వంశీకృష్ణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి మరింత భరోసా కల్పించడానికి తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య శ్రీ కింద దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి చెక్కులు అందజేస్తుందని చెప్పారు. పేదలకు సైతం కార్పొరేట్ వైద్యం అందిస్తూ వారి ప్రాణాలకు భరోసా కల్పిస్తూ నిధులు మంజూరు చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజాభిమానాన్ని సంపాదిస్తుందన్నారు. కష్టకాలంలో ప్రజలకు అందుబాటులో ఉండి వారికి బాసటగా నిలవడం తన ముందున్న ప్రధాన కర్తవ్యం అని ఎమ్మెల్యే వంశీకృష్ణ స్పష్టం చేశారు. తన ఐదు సంవత్సరాల పదవి కాలంలో



ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడానికి ప్రజలు పనులు ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని ఆయన తెలిపారు. కళ్యాణ లక్ష్మి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఆడపిల్లల తల్లిదండ్రులకు చెక్కులను అందజేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. 250 మందికి చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చ్కెర్మన్ గార్లపాటి శ్రీనివాసులు,ఆర్డీవో మాధవి,నాయకులు గోపాల్ రెడ్డి, రామనాథం,నర్సయ్య అచ్చంపేట తహసీల్దార్ మురళి మోహన్,ఉప్పునుంతల తాసీల్దార్, డిటి రవూఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వాకిటి శ్రీహరి సేవా సమితి ఆధ్వర్యంలో ఫ్యాన్ల వితరణ

### - బీసీ గురుకులానికి 20 ఫ్యాన్లు అందజేత

### - విద్యాలయాల అభివృద్ధికి కలిసిరావాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి



**సెప్టెంబర్ 3:**

మఖ్తల్ టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు బోయ రవికుమార్, ఇతర కాంగ్రెస్ బృందం సమిష్టిగా సేవా గుణాన్ని చాటుకున్నారు. వాకిటి శ్రీహరి అన్న సేవా సమితి పేరిట ఎమ్మెల్యే చేతుల మీదుగా బీసీ బాలుర గురుకులానికి 20 సీలింగ్ ఫ్యాన్లను అందజేశారు. గత నెల ఆగస్ట్ 14వ తేదీన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి బీసీ గురుకులంలో నిద్ర చేయగా.. విద్యార్థులు ఫ్యాన్లు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తాజాగా మఖ్తల్ టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఫ్యాన్లను ఆందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఆందరూ కలిసి... బీసీ గురుకుల విద్యార్థులకు ఫ్యాన్లు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాగే మఖ్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం పార్టీలకతీతంగా ఉన్నతస్థాయి లోనివారు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నేతలు లక్ష్మారెడ్డి, కట్టా సురేష్ గుప్తా, గణేష్ కుమార్, ఆనంద్ గౌడ్, చంద్రకాంత్ గౌడ్, బోయ వెంకటేష్, కట్టా వెంకటేష్, సాయి ఫైనాన్స్ శీను ,నూరుద్దీన్, హుసాముద్దీన్, సాదిక్, ఫయాజ్, కల్లూరి గోవర్ధన్, గుంథలి రవి, బోయ నర్సింహ, మెకానిక్ రాము , పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సంపాదకీయం

బుధవారం, సెప్టెంబర్ 4, 2024

# చిత్తశుద్ధే హైడ్రా సక్సెస్‌కి మూలం

దాదాపు 25 లక్షల గృహాలున్న హైదరాబాద్ నగరంలో నిజాం కాలం నుండి కొన్ని వేల నీటి కుంటలు, చెరువులు, సరస్సులు, నాలాలు ఉండేవి. అనేక తోటలతో అందమైన నగరంగా విలసిల్లింది. కానీ వాటిలో 60-70 శాతం అక్రమంగా ఆక్రమించి పెద్ద భవనాలు, పరిశ్రమలు, నివాస గృహాలు, ఫామ్ హౌస్‌లు, అపార్ట్ మెంట్లు, ఫార్మా సిటీలు నిర్మించారు అక్రమదారులు.. భాగ్యనగరంలో వర్షాకాలం వస్తే చాలు నీరు ఉప్పొంగి రోడ్లను, గృహ సముదాయాలను వరద ముంచెత్తుతోంది. దీంతో నీటి వనరుల పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం “హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్” (హైడ్రా)ను ఏర్పాటు చేసింది. నిబంధనలను ఉల్లంఘించి, చట్ట వ్యతిరేకంగా అక్రమ నిర్మాణాలు చేపడితే తప్పకుండా వాటిని కూల్చి వేయవలసిందే. దీనికి సామాన్య ప్రజల నుండి హృదయ పూర్వకంగా అభినందనలు ప్రభుత్వానికి వస్తున్నాయి. హైదరాబాద్ భాగ్యనగరంగా ప్రసిద్ధి. నిజాం రాజ్యానికి రాజధాని. 500 సంవత్సరాల పైబడిన పురాతన చారిత్రక నగరం. ఈ నగరం ఇప్పుడు సురక్షత, ఆవాసయోగ్యమైన, విశ్వనగరంగా విఖ్యాతి గాంచింది. ఈ మహానగరంలో ఒక్క తెలుగు వారే కాక దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలు ఉద్యోగ, ఉపాధి కోసం వచ్చి ఇక్కడ స్థిరపడ్డారు. చిరు వ్యాపారం చేసుకునే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. కోటికి పైగా జనాభా వున్న రాజధానిలో ఫ్లోటింగ్ పాపులేషన్ కూడా సుమారు 1 లక్షా 50 వేల మంది ఉంటారని ప్రభుత్వ అంచనా. వీరందరికి తగినంతగా తాగునీరు, ఇతర అవసరాలకు సరిపడా నీటి వసతి అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను, తర్వాత తెలంగాణను వరుసగా పాలించిన ప్రభుత్వాలు.. చెరువులపై అక్రమ నిర్మాణాలకు అలవోకగా అనుమతులిచ్చేశాయి. దీంతో వర్షాకాలంలో నీరు సహజంగా ప్రవహించి చెరువులలోకి చేరకుండా ఈ అక్రమ కట్టడాలు అడ్డుకుంటున్నాయి. దీంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరుగుతుంది. ట్రాఫిక్ నిలిచిపోయి ప్రజా జీవితం దుర్భర మౌతుంది.నీటి వనరుల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పరచిన హైడ్రా ఉద్దేశం చాలా మంచిది. నిబంధనలను ఉల్లంఘించి, చట్ట వ్యతిరేకంగా అక్రమ నిర్మాణాలు చేవడితే తప్పకుండా వాటిని కూల్చి వేయవలసిందే. అందుకే ప్రభుత్వానికి సామాన్య ప్రజల నుండి హృదయ పూర్వకంగా అభినందనలు వస్తున్నాయి. గతంలో హైకోర్టు, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు కూడా సానుకూలంగా ఉన్నాయి. ప్రభుత్వ, ప్రజల ఆస్తుల పరిరక్షణ ప్రస్తుత, భవిష్యత్ తరాలకు ప్రకృతి వనరుల పరిరక్షణ అవసరం. అయితే హైడ్రా పనితీరుపై కొన్ని విమర్శలు వస్తున్నప్పటికీ హైడ్రా సృష్టిస్తున్న సంచలనం అంతా ఇంతా కాదు. అయితే ఈ ప్రక్రియ ఆరంభ శూరత్వం కాకూడదు. ఇకముందు అక్రమ కట్టడాలు లేకుండా ప్రభుత్వ ఆస్తులకు కంచెలు వేయాలి. సైన్ బోర్డులు తగిలించాలి. నిష్పాక్షికంగా, పారదర్శకంగా, రాజకీయ పార్టీలకు అతీతంగా హైడ్రా చట్టబద్ధంగా పనిచేయాలి. అది నిరూపించడం కోసం మొదట కాంగ్రెస్ నాయకుల ఆక్రమణలపై కూల్చివేతలు ప్రారంభించి, విపక్షాల అక్రమ కట్టడాల జోలికి వెళ్లాలి. ప్రభుత్వం తనవారు, పరాయివారు అనే పక్షపాతం ఎట్టి పరిస్థితుల్లో చూపరాదు. చెరువులు, కుంటలు, ఇతర సహజ వసరుల రక్షణ చేపట్టాలి. ధనికులకు, పారిశ్రామిక వేత్తలకు, సినీ సెలబ్రిటీలకు అనుచిత మర్యాదలు చూపి చట్ట వ్యతిరేక చర్యలకు మద్దతు ఇవ్వరాదు. రాగ ద్వేషాలకు, రాజకీయ కక్ష సాధింపులకు హైడ్రాను వాడరాదు. స్వపక్షం, విపక్ష హొదాలకు అతీతంగా హైడ్రా పనిచేయాలి. అయితే, ఇప్పటికే అక్రమ కట్టడాలలో ఇళ్లు కొనుక్కున్న వారికి బిల్డర్స్ ఆస్తులను జప్తు చేసి నష్టపరిహారం ఇవ్వాలి. పేదవారి ఇళ్లను కూల్చినప్పుడు వారికి వెంటనే ప్రభుత్వ భూమి ఇవ్వాలి. లేదా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి. లేదా తగిన నష్టపరిహారం వెంటనే చెల్లించాలి. బిల్డర్లతో కుమ్మక్కై ఇష్టారీతిన రిజిస్ట్రేషన్లు, లేఅవుట్ పర్మిషన్లు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. వారి ఆస్తులు జప్తు చేసి, జైలుకు పంపాలి. చెరువులపై కట్టిన కట్టడాలను కూల్చినప్పుడు కట్టడాల వ్యర్థాలను తీసివేసి చుట్టూ కంచె వేసి, పరిసర కాలనీ వాసులకు చెరువుల పరిరక్షణా బాధ్యతలను అప్పగించాలి. ప్రతి జిల్లాలోనూ హైడ్రా వంటి సంస్థలను ఏర్పాటు చేయాలి. చెరువులు, కుంటలు, నాలాలు చెక్ డ్యాముల పరిరక్షణకు, ప్రభుత్వ ఆస్తుల రక్షణకు ప్రజా సంఘాలను ఏర్పాటు చేసి వారికి బాధ్యత, అధికారాలు అప్పగించాలి. ప్రభుత్వ చిత్తశుద్ధే హైడ్రా విజయానికి ఆధారమవుతుంది. నిజాం రాజ్యానికి రాజధాని. 500 సంవత్సరాల పైబడిన పురాతన చారిత్రక నగరం. ఈ నగరం ఇప్పుడు సురక్షత, ఆవాసయోగ్యమైన, విశ్వనగరంగా విఖ్యాతి గాంచింది. ఈ మహానగరంలో ఒక్క తెలుగు వారే కాక దేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలు ఉద్యోగ, ఉపాధి కోసం వచ్చి ఇక్కడ స్థిరపడ్డారు. చిరు వ్యాపారం చేసుకునే వారి సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది.

# శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం నేపథ్యం



నిజాం రాజ్యంలో తొలి తెలుగు గ్రంథాలయం స్థాపన ఎప్పుడు ఎక్కడ జరిగిందో చాలా మందికి తెలియదు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం హైదరాబాదులోని ప్రాచీన గ్రంథాలయము. అప్పటి రాంకోఠిలో గల రావిచెట్టు రంగారావు బంగాళాలో స్థాపించడం జరిగింది. తొలుత కొంతకాలం తమ బంగళాలోనే నిర్వహించబడ్డ భాషా నిలయానికి రావిచెట్టు సహధర్మ చారిణి లక్ష్మీ నరసమ్మ సేవలను అందించేది. ఆమెనే శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయముకు అవసరమైన ఇల్లు కొనడానికి 3,000 రూపాయలు విరాళ మివ్వగా, ఆ డబ్బుతో ఇప్పుడు సుల్తాన్ బజార్‌లో భాషా నిలయం భవనం ఉన్న చోటనే 1910లో ఒక పెంకుటిల్లు కొని, కొన్ని మార్పులు చేసి అందులో గ్రంథాలయం నెలకొల్పడం విశేషం. తెలుగంటే వారికి వల్లమాలిన అభిమానం గల రంగారావు, కొమర్రాజు లక్ష్మణరావుతో కలసి శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయం, తర్వాత విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలిని స్థాపించారు. ఒక సంస్కృత గ్రంథాలయాన్ని స్థాపించి, దాని అభివృద్ధికి తోడ్పడి “శ్రీ శంకర భగవత్పూజ్యపాద గీర్వాణరత్న మంజూష” అన్న పేరుతో సంస్కృత గ్రంథాలయాన్ని ఆ గ్రంథాలయంలో కలిపారు. అందులో చతుర్వేదాలు, దశోపనిషత్తులు, అష్టాదశ పురాణాలు, కావ్యాలు, నాటకాలు ఇత్యాది సంస్కృత ప్రబంధాలెన్నో కొనుగోలు చేసి సేకరించి పాఠకుల సౌకర్యార్థం ఉంచారు. ఈ గ్రంథాలయం తాలూకు రెండువేల రూపాయల విలువపై వచ్చే వడ్డీతో ప్రతియేట కొత్తగా వచ్చే సంస్కృత గ్రంథాలు కొనుగోలు చేసేవారు. అలా గ్రంథాలయం మొదట రంగారావు ఇంట్లోనే స్థాపించ బడింది. ఈ గ్రంథాలయం సెప్టెంబర్ 1, 1901 సంవత్సరంలో (ప్లవ నామ సంవత్సరం శ్రావణ బహుళ తదియ ఆదివారం) హైదరాబాదులోని రామ కోటి ప్రాంతంలో స్థాపించ బడింది. ఇది తెలంగాణా ప్రాంతంలో మొదటి గ్రంథాలయం. దీని స్థాపనతో ప్రారంభమైన నిజాం రాష్ట్ర ఆంధ్రోద్యమం తెలంగాణా ప్రజలలో చైతన్య కలుగజేసి తెలుగు భాషా సంస్కృతుల పునరుజ్జీవనానికి అపారమైన కృషి జరిపింది. నాటి వ్యవస్థాపక సమావేశానికి పాల్వంచ, భద్రాచలం సంస్థానాధిపతి రాజా పార్థసారథి అప్పారావు అధ్యక్షత వహించారు. ఆ గ్రంథాలయం తొలి అధ్యక్షుడుగా రాజానాయని వెంకట రంగారావు బహదూర్, కార్యదర్శిగా రావిచెట్టు రంగారావు ఎన్నికయ్యారు. ఆనాటి సభలో పాల్గొన్న పెద్దలలో మునగాల రాజా నాయని వెంకట రంగారావు, రఘుపతి వెంకటరత్నం నాయుడు, డా. ఎం.జి.నాయుడు, ఆదిపూడి సోమనాథరావు, శ్రీ మైలవరపు నరసింహశాస్త్రి, రావిచెట్టు రంగారావు, ఆదిరాజు వీరభద్రరావు, కొఠారు వెంకట్రావు నాయుడు పేర్కొనదగినవారు. ఈ సంస్థ ప్రథమ గౌరవ కార్యదర్శి రావిచెట్టు రంగారావు 1910లో స్వర్గస్థులు కాగా, ఆయన స్థానంలో కర్పూరం పార్థసారధి నాయుడు కార్యదర్శిగా గ్రంథాలయానికి స్వంత భవనం నిర్మించాలని సంకల్పించారు.రంగారావు సతీమణి శ్రీమతి రావిచెట్టు లక్ష్మీ నరసమ్మ గారు భాషా నిలయానికి అవసరమైన ఇల్లు కొనడానికి 3,000 రూపాయలు విరాళం ప్రకటించారు. దానితో ఇప్పుడు సుల్తాన్‌బజార్ లో భాషా నిలయం భవనం ఉన్న చోటనే 1910లో ఒక పెంకుటిల్లు కొని, కొన్ని మార్పులు చేసి అందులో గ్రంథాలయం నెలకొల్పడం జరిగింది. 1915 సంవత్సరంలో ఆంధ్ర పితామహుడిగా ప్రసిద్ధిచెందిన శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులు కార్యదర్శి పదవిని చేపట్టిన తర్వాత పాత ఇల్లు స్థానంలో కొత్త భవనం నిర్మించడానికి దీక్ష వహించారు. నాయని వెంకట రంగారావు, కర్పూరం పార్థసారధి, నాంపల్లి గౌరీశంకర వర్మ, లాల్ జీ మేఘ్ జీల ఆర్థిక సహాయంతో నూతన భవన నిర్మాణం జరిగింది. ఈ భవనానికి ప్రఖ్యాత విద్యావేత్త కట్టమంచి రామలింగారెడ్డి సెప్టెంబర్ 30, 1921 తేదీన ప్రారంభోత్సవం చేశారు. భాషా నిలయం జంట నగరాలకే కాక తెలంగాణ ప్రాంతపు తెలుగు వారందరికీ కూడలి స్థలమైనది. ఉత్సవాలు, ప్రసంగాలు, సభలు, సమావేశాలు జరుపుకోవడానికి మంచి అవకాశం కలిగింది. శ్రీ కృష్ణదేవ రాయలు జయంతి ఉత్సవంతో ప్రారంభించి నన్నయ, తిక్కన, పోతన, వేమన మొదలైన మహాకవుల జయంతి ఉత్సవాలను ప్రతియేట జరుపుతూ ఉండేవారు. ప్రాచీన కవులే కాక కందుకూరి, గురజాడ, గిడుగు, కొమర్రాజు వంటి ఆధునిక భాషా సేవకుల జయంతులు, వర్ధంతులు కూడా జరుప సాగారు. భాషా నిలయం స్థాపన జరిగి 25 సంవత్సరాల రజతోత్సవాలను 1927 ఫిబ్రవరి 16, 17, 18 తేదీలలో కావ్యకంఠ గణపతి శాస్త్రి అధ్యక్షతన జరిగాయి. అప్పటి గౌరవ కార్యదర్శి బూర్గుల రామకృష్ణా రావు ప్రధాన పాత్ర పోషించి రజతోత్సవ సంచిక ప్రచురించారు. దీని స్వర్ణోత్సవాలు 1952 సెప్టెంబరు 1వ తేదీనుండి మూడు రోజులపాటు అప్పటి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు అధ్యక్షత వైభవంగా జరిగాయి. అప్పటి ఆంధ్ర ప్రభుత్వ ఆస్థానకవి శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి ప్రారంభోత్సవం చేశారు. భాషా నిలయ వజ్రోత్సవాలు 1962 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అధ్యక్షతన జరిగిన మూడు రోజుల ఉత్సవాలు నిర్వహించి వివిధ వజ్రోత్సవ సంచికను ప్రచురించారు.భాషా నిలయపు అమృతోత్సవం 1977లో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు నేతృత్వంలో అత్యంత వైభవంగా జరిగాయి. శతాబ్ది ఉత్సవాలు 2002 సెప్టెంబర్ 16వ తేదీన భాషా నిలయం ప్రాంగణంలో అత్యంత వైభవంగా జరిగాయి. అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ ఉత్సవాలను ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగాక 2016 జూన్ 29నుండి తెలుగు భాషా నిలయంగా పేరు మార్చుకుని, సాహితీ ప్రియులకు ఉపకరిస్తున్నది. 2015 అక్టోబర్ 29నుండి నుండి సీనియర్ జర్నలిస్టు ఉడయవార్లు కార్యదర్శిగా, ప్రభుత్వ సలహాదారు కే.వీ. రమణాచారి గౌరవ అధ్యక్షులుగా, స్వాతంత్ర సమర యోధులు నూతి శంకర్ రావు కార్యనిర్వాహక అధ్యక్షులుగా, నేటికీ, సాహిత్య సభలూ, సమావేశాలు జరిపిస్తున్నారు. 2016లో రావిచెట్టు రంగారావు దంపతుల విగ్రహాలను ఆవిష్కరించారు. మూలనిధిని సమకూర్చుకుని, వడ్డీ డబ్బులతో తెలుగు భాషా పరిరక్షణకు పాటుపడిన మహనీయుల స్మృత్యర్థం మాసానికి ఒకసారి జయంతి వేడుకలు నిర్వహించి, వారి పేర్ల మీద 9 అవార్డులు, నగదు అందిస్తున్నారు.

# ఆహారంపై అవగాహన అవసరం..!

జాతీయ పోషకాహార వారోత్సవం (ఎన్ఎన్‌డబ్ల్యు) పోషణ, ఆరోగ్య సంబంధిత సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారిస్తుంది. ఆరోగ్యం మరియు సంక్షేమం ప్రాముఖ్యతపై ప్రతి ఒక్కరిలోనూ అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 1 నుండి 7వ తేదీ వరకు ఈ వారోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ బృహత్ కార్యక్రమ ప్రచారాన్ని 1982లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించింది. పోషకాహార లోపం వల్ల ప్రభావాలు, కారణాలు, ప్రతికూల చర్యలను హైలైట్ చేసి ప్రజలలో ఆరోగ్యకరమైన జీవనం, మంచి ఆరోగాన్ని ప్రోత్సహించేందుకు ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. జీవించడానికి ప్రాథమిక అవసరంలో మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించడం అసంభవం. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదించినా, ఇంకొకరు రోజంతా ఏసీ గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా... కడుపు నింపు కోవడానికే. కోటి విద్యలు కూటి కోరకే.. ముందు కడుపు నిండాకే మనిషి మరో దాని గురించి ఆలోచిస్తున్నాడు. అయితే ఆ తినడంలో పోషక పదార్థాలపై ఏ మాత్రం దృష్టి పెట్టక పోవడం అనారోగ్యానికి హేతువు అవుతున్నది. ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగుతామనో, లావు అయిపోతామనో అనేక కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్తలు పడుతున్నారు.

ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదురుకుంటున్న




వారు చాలా మంది ఉన్నారు. ప్రతి ఒక్కరూ ఎలాంటి జబ్బుల బారిన పడకుండా, ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన పెంపొందించు కోవాలి. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసు కోవాలి. చిన్నారులకు కనీసం 9నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బా పాలను అలవాటు చేస్తే.. అప్పటి నుంచే వారిలో పోషకాహార లోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతో పాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినకలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణంగా ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం.

విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గు చూపడం... ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహార ధాన్యాల ధరలు అందుబాటు లోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాలలో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70 శాతం కంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాలవల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్ని దేశాలలో కరువు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60 శాతం జనాభా పోషకాహార లోపంతో బాధ పడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం 75 దాటింది. దాదాపు 22 దేశాలలో (వాటిలో 16 ఆఫ్రికాలోవే) పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది. భారతీయులు రోజూ కనీసం 400 గ్రాముల కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. పోషకాలు అధికంగా ఉండే ఆహారం శక్తిని అందిస్తాయి.

# పొంచి ఉన్న అనారోగ్యం అధికారుల నిర్లక్ష్యం





**తెలంగాణ క్యాపిటల్ న్యూస్ ఇల్లంతకుంట:**
అనంతగిరి ఆర్ అండ్ ఆర్ కాలనీ లో మురుగు నీరు పోవడానికి సరైన ప్రణాళికలు లేకుండా నిర్మించిన డ్రైనేజి నీరు నిలవడం వలన డెంగ్యూ దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉన్నది అలాగే ప్రభుత్వ పాఠశాల వద్ద గుంత తవ్వి మధ్యలోనే వదిలివేసిన పనులపై అధికారులు స్పందించి అలసత్వం వహించిన కాంట్రాక్టర్ పై చర్యలుతీసుకొని ఆగిపోయిన పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థులు మరియు ప్రజలు జబ్బుల బారిన పడకుండా చూడాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

# క్లారిటీ ఇచ్చిన అదితిరావు హైదరీ!



గత మార్చిలో హీరో సిద్ధార్థ్, హీరోయిన్ అదితిరావు హైదరీలు సీక్రెట్‌గా ఎంగేజ్మెంట్ చేసుకున్న విషయం తెలిసిందే. వనపర్తి జిల్లా శ్రీరంగాపురంలోని రంగనాథస్వామి ఆలయంలో వీరి నిశ్చితార్థ వేడుక జరిగింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో అదితి పాల్గొనగా.. ఎప్పుడు పెళ్లి చేసుకుంటారనే ప్రశ్న ఎదురైంది. ఇందుకు సిద్ధార్థ్‌తో ప్రేమ, పెళ్లి గురించి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. రంగనాథస్వామి ఆలయంలోనే తామిద్దరం పెళ్లి చేసుకుంటామని అదితి చెప్పారు. 'మహాసముద్రం సినిమా షూటింగ్ సమయంలోనే సిద్ధార్థ్‌తో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయమే క్రమంగా ప్రేమగా మారింది. మా నాన్నమ్మ అంటే చాలా ఇష్టం.

మాకు హైదరాబాద్‌లో ఓ స్కూల్ ఉంది. నేను చిన్నతనంలో ఎప్పుడు అక్కడే ఉండేదాన్ని. ఆ స్కూల్ అంటే చాలా ఇష్టం. కొన్నాళ్ల క్రితం మా నానమ్మ కన్నుమూశారు. ఓ రోజు సిద్దార్థ్ నన్ను ఆ స్కూల్‌కు తీసుకెళ్లాడు. అక్కడ మోకాళ్లపై కూర్చొని నాకు ప్రపోజ్ చేశాడు. సిద్దార్థ్ ప్రపోజ్ చేసిన తీరు ఎంతో నచ్చింది. నాన్నమ్మ ఆశీస్సులకోసమే అక్కడ ప్రపోజ్ చేశాడు' అని అదితిరావు హైదరీ చెప్పారు. 'శ్రీరంగాపురంలోని రంగనాథస్వామి ఆలయంతో మా కుటుంబానికి ఎంతో అనుబంధం ఉంది. అందుకే అక్కడే సిద్ధార్థ్, నేను నిశ్చితార్థం చేసుకున్నాం.

## హీరోయిన్ సంచలన వ్యాఖ్యలు!



మలయాళ చిత్ర పరిశ్రమలో నటీమణులు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితుల గురించి 'జస్టిస్ హేమ కమిటీ' ఓ నివేదిక సిద్ధం చేసిన విషయం తెలిసిందే. హేమ కమిటీ రూపొందించిన రిపోర్టులో షాకింగ్ విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇండస్ట్రీకి చెందిన కొందరు ప్రముఖులు.. నటీమణులను ఓ ఆటబొమ్మలా చూస్తారని పేర్కొంది. హేమ కమిటీ రిపోర్ట్ అనంతరం చాలా మంది నటీమణులు తమపై జరిగిన లైంగిక వేధింపుల గురించి మాట్లాడటం మొదలుపెట్టారు. ప్రస్తుతం భారతీయ సినిమా మొత్తం దీని గురించే మాట్లాడుకుంటుంది. హేమ కమిటీ నివేదిక తీవ్ర దుమారం కొనసాగుతున్న వేళ ప్రముఖ నటుడు, మెగాస్టార్ మోహన్‌లాల్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ (అమ్మ) అధ్యక్ష పదవికి రాజీనామా చేశారు. ఆయనతో పాటు 17 మంది సభ్యులు రాజీనామా చేశారు. ఈ మూకుమ్మడి రాజీనామాల నిర్ణయంపై హీరోయిన్ పార్వతి స్పందించారు. ఈ విషయాన్ని మీడియాకు వివరించే స్థితిలో ఉన్న మోహన్‌లాల్ వైదొలగడం ఎంత పిరికితనం అని విమర్శించారు. అమ్మ అధ్యక్ష పదవికి రాజీనామా చేయడం పిరికిపంద చర్య అని పేర్కొన్నారు. ఓ ఇంటర్వ్యూలో పార్వతి మాట్లాడుతూ%ొ% 'ఈ వార్త వినగానే నేను ముందుగా షాక్ అయ్యా. ఇది ఎంత పిరికితనం. విషయాన్ని మీడియాకు వివరించే స్థితిలో ఉన్న వాళ్లు తమ బాధ్యతల నుంచి వైదొలగడం పిరికితనమే. రాజీనామా చేయకుండా ప్రభుత్వంతో కలిసి పని చేస్తే అద్భుతంగా ఉండేది. నేను గతంలో అమ్మలో భాగమే. వారు ఎలా పని చేస్తారో నేను చూశాను. నేను అసోసియేషన్‌కు రాజీనామా చేయడానికి ఒక కారణం ఉంది.

## ప్రశాంత్ వర్మ సినిమాలో బాలయ్య...



బాలకృష్ణ వారసుడు మోక్షజ్ఞ తేజ తెరంగేట్రం ఇదిగో అదిగో అంటూ గత కొంతకాలంగా వార్తలు వినిపిస్తూనే ఉన్నాయి. కానీ వారసుడి ఎంట్రీ మాత్రం జరగడం లేదు. అయితే ఈసారి మాత్రం ఎంట్రీ పక్కా అన్నట్లే సౌండ్ వినిపిస్తుంది. కాగా బాలయ్య తన వారసుడిని ఆడియన్స్ కి పవర్ ఫుల్ గా పరిచయం చేసే భాద్యతని యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మకి అప్పజెప్పినట్లు చెబుతున్నారు. ఆల్రెడీ స్టోరీ కూడా ఫైనల్ అయ్యిందని, ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ జరుగుతున్నట్లు సమాచారం. కాగా ఈ సినిమాలో కేవలం వారసుడు మాత్రమే కాదట, బాలయ్య కూడా కనిపించబోతున్నారట.

## రాజకీయాల్లోకి వస్తా....




చిత్రసీమకు రాజకీయ రంగానికి దగ్గరి సంబంధం ఉన్న సంగతి తెలిసిందే. చిత్రసీమలో రాణించిన చాలామంది రాజకీయాల్లోకి అడుగుపెట్టి సక్సెస్ అయినా వారు ఉన్నారు..అలాగే ఫ్లాప్ అయినవారు ఉన్నారు.

కొంతమంది మాత్రం ఎన్ని అపజయాలు వచ్చిన ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకొని విజయం సాధించే వరకు కష్టపడ్డారు. అలాంటి వారిలో పవన్ కళ్యాణ్ ను ఉదాహరణ గా చెప్పుకోవచ్చు. తన అన్న ప్రజారాజ్యం పార్టీ పెట్టి మొదటి విడతలోనే విజయం సాధించినప్పటికీ..రాజకీయాల్లో ఎక్కువగా కాలం ఉండలేక..కాంగ్రెస్ లో ప్రజారాజ్యాన్ని విలీనం చేసి, మళ్లీ సినిమాల్లోకి వచ్చారు. కానీ పవన్ కళ్యాణ్ మాత్రం సినిమాలు , రాజకీయాలు రెండు చూసుకుంటూ సక్సెస్ అయ్యారు. ప్రస్తుతం ఏపీ డిప్యూటీ సీఎం గా బాధ్యతలు చేపట్టారు. ఇక పవన్ కళ్యాణ్ ను ఉదాహరణ గా తీసుకోని చాలామంది సినీ ప్రముఖులు రాజకీయాల్లోకి రావాలని చూస్తున్నారు. ముఖ్యంగా తమిళనాట వరుసగా హీరోలు తమ రాజకీయ ప్రవేశం గురించి ప్రకటిస్తూ వస్తున్నారు. ఇప్పటికే కమల్ హాసన్ , విజయ్ వంటి వారు రాజకీయాల్లోకి అడుగుపెట్టగా..ఇక విశాల్ కూడా రాజకీయాల్లోకి వచ్చేందుకు సై అంటున్నాడు. తాజాగా ఆయన మాట్లాడుతూ..

అన్ని పనులు పక్కన పెట్టేసి రాజకీయాల్లోకి వస్తే బాగుంటుందనిపిస్తోందని, త్వరలోనే రాజకీయాల్లోకి వస్తానని, ప్రజాసేవ చేస్తానని విశాల్ తెలిపారు. విషయం ఏదైనా సరే తాను నిజయతీగా మాట్లాడతానని, తన మాదిరి అందరూ ఉండలేరని చెప్పుకొచ్చారు. తనకు చాలా సింపుల్ గా ఉండటమే ఇష్టమని, ఆడంబరంగా బతకడం తనకు ఇష్టం ఉండదని అన్నారు.

## నటిగా ఉండడం ఇష్టం లేదు



నటిగానే కొనసాగడం తనకు నచ్చదు అని బాలీవుడ్ నటి కంగనా రనౌత్ చెప్పారు. నటీనటులుగా ఉండటం ఎంత ఇబ్బందికరంగా ఉంటుందో తెలిసిన మంచి దర్శకుల్లో తానూ ఒకరినన్నారు. దర్శకురాలిగా ఉండటం ఎంతో ఇష్టం అని చెప్పుకొచ్చారు. ఓ సమయంలో ఆఫర్స్ లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నానని, దేశం విడిచి విదేశాలకు వెళ్లిపోవాలనుకున్నా అని కంగనా తెలిపారు. కంగనా నటిస్తూ, దర్శకత్వం వహించిన చిత్రం 'ఎమర్జెన్సీ'. సెప్టెంబర్ 6న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన కెరీర్ గురించి చెప్పారు. 'నటిని కావాలనే ఆశతో 2004లో ముంబైకి వచ్చా. ఆరంభంలో గ్యాంగ్‌స్టర్, వోహ లమ్హే వంటి చిత్రాల్లో నటించాను. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన సూపర్ మోడల్, గ్యాంగ్‌స్టర్ వంటి ఎన్నో పాత్రలు చేశాను. నా నటనకు ఎన్నో ప్రశంసలు దక్కాయి. కంగనా నటిస్తూ, దర్శకత్వం వహించిన చిత్రం 'ఎమర్జెన్సీ'. సెప్టెంబర్ 6న ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన కెరీర్ గురించి చెప్పారు. 'నటిని కావాలనే ఆశతో 2004లో ముంబైకి వచ్చా. అయితే దాదాపు దశాబ్దకాలం పాటు నాకు అవకాశాలు రాలేదు. ఆఫర్స్ లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా. దేశం వదిలి వెళ్లిపోవాలనుకున్నా' అని కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి కంగనా రనౌత్ చెప్పారు. నటిగా కంటే దర్శకురాలిగానే తనకు వర్క్ చేయడం బాగుంటుందని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు కంగనా సమాధానం ఇచ్చారు. 'నటిగా వర్క్ చేయడం నాకు పెద్ద కష్టం కాదు. నటిగానే కొనసాగడం నాకు నచ్చదు. అందుకు పలు కారణాలు ఉన్నాయి. ఓ నటిగా చెప్పాలంటే.. సెట్‌కు సంబంధించి పూర్తి సమాచారం మన వద్ద ఉండదు. దర్శకురాలిగా ఉండటం ఇష్టం. సెట్‌లో ఏం జరుగుతుంది? అన్నది నేను చెప్పగలను.

## నష్టపరిహారం డిమాండ్ చేసిన నటి..!



బాలీవుడ్ నటి రిమీ సేన్ రూ. 50 కోట్ల నష్టపరిహారం చెల్లించాలని లగ్జరీ కార్ల తయారీ సంస్థ జాగ్వార్ ల్యాండ్ రోవర్‌కు లీగల్ నోటీసు పంపింది.

తన కారులో చాలా సాంకేతిక లోపాలు ఉన్నాయని ఫిర్యాదు చేసినప్పటికీ డీలర్‌షిప్ వద్ద తన ఫిర్యాదును పరిష్కరించలేదని నటి ఆరోపించింది. రిమి సేన్ 2020 సంవత్సరంలో రూ. 92 లక్షల విలువైన ల్యాండ్ రోవర్ వేరియంట్‌ను కొనుగోలు చేసింది. నటి ఫిర్యాదు ప్రకారం.. ఆమె ఈ పెద్ద సైజు లగ్జరీ కారును కంపెనీ అధీకృత డీలర్ అయిన సతీష్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి కొనుగోలు చేసింది.

కోవిడ్ సమయంలో లాక్డౌన్ కారణంగా కారు చాలా తక్కువగా నడిచిందని పేర్కొన్నారు. అయితే ఆమె కారులో కొన్ని కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత సన్‌రూఫ్ నుండి శబ్దం రావడం ప్రారంభమైంది. కారు సౌండ్ సిస్టమ్, వెనుక కెమెరా పనిచేయలేదు. దీనిపై ఆమె 2022 ఆగస్టు 25న డీలర్‌షిప్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.

## ఈసారి రెట్టింపు వినోదంతో 'మత్తు వదలరా 2'...



'మత్తు వదలరా' సినిమాతో ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించారు దర్శకుడు రితేశ్ రానా. ఇప్పుడాయన దీనికి కొనసాగింపుగా 'మత్తు వదలరా 2'తో అలరించేందుకు సిద్ధమయ్యారు. శ్రీసింహా కోడూరి, ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన చిత్రమిది. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో చెర్రీ, హేమలత సంయుక్తంగా నిర్మించారు.

సత్య, వెన్నెల కిశోర్ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు.

ఈ సినిమా సెప్టెంబరు 13న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం హైదరాబాద్‌లో టీజర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో శ్రీసింహా మాట్లాడుతూ.. "మత్తు వదలరా'ని ప్రేక్షకులు పెద్ద హిట్ చేశారు. కొంతమంది దాన్ని థియేటర్స్‌లో చూడలేకపోయామని మెసేజ్‌లు చేశారు. వాళ్లందరికీ రెండు రెట్ల వినోదాన్ని.. థ్రిల్‌ను రుచి చూపించేలా ఈ రెండో భాగాన్ని సిద్ధం చేశాం.

## ఇప్పటికీ ఆమే నాకు స్ఫూర్తి....!



'క్రూ'తో ఇటీవలే ప్రేక్షకులను పలకరించిన అందాల తార కృతి సనన్.. త్వరలో 'దో పత్తీ'తో తెరపైకి రావడానికి ముస్తాబవుతోంది. మిస్టరీ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో సీనియర్ కథానాయిక కాజోల్‌తో కలిసి నటించనుంది కృతి. ఈ సినిమాతోనే ఆమె నిర్మాతగానూ మారడం మరో విశేషం. ఈ సందర్భంగా కాజోల్‌తో కలిసి నటించిన 'దిల్‌వాలే' సినిమా రోజుల్ని గుర్తు చేసుకుంటూ కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది కృతి.